

పాత బాన్సువాడలో ప్రచారంలో పాల్గొన్న కూతురు అరుణారెడ్డి, కోడలు సోనిరెడ్డి



హన్మాజీపేట్‌లో ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ దొడ్ల నీరజావెంకట్రాంరెడ్డి



గోవూర్‌లో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పోచారం శ్రీనివాసరెడ్డి

# పోచారానికి మద్దతుగా ఊరురా ప్రచారం

- చింతకుంట ప్రచారంలో పోచారం శ్రీనివాసరెడ్డి
- కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థన
- ఊరూరా పోచారానికి బ్రహ్మరథం..
- పెద్ద సం ఖ్యలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



మోస్రాలో బైక్ ర్యాలీతో స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

బాన్సువాడ/బాన్సువాడ రూరల్/నస్రుల్లాబాద్/ వర్ని/ చందూర్/కోటగిరి, నవంబర్ 21: బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా బాన్సువాడ, బీర్కూర్, బాన్సువాడ రూరల్, నస్రుల్లాబాద్, కోట గిరి, రుద్రూర్, వర్ని, చందూర్ మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహించారు. బాన్సువా డలో స్పీకర్ పోచారం కూతురు అరు ణారెడ్డి, కోడలు సోనిరెడ్డి ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థిం చారు. కారు గుర్తుకు ఓటు వేసి పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించా లని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్, నాయ కులు జలపతిరెడ్డి, జడ్పీటీసీ పద్మాగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అనిత, ఇందిరారెడ్డి, పత్తి శ్రీకాంత్, రాజ శేఖర్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. కద్లాపూర్‌లో ఎంపీపీ దొడ్ల నీరజారెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. కోనాపూర్‌లో ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింహులు, సంగోజీపేట్, హన్మాజీపేట్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆ ర్ఎస్ పార్టీ మండల అధ్యక్షు డు మోహన్‌నాయక్ పులికుచ్చ తండా, పులిగుం డు తండా, సోమ్లానాయక్‌తండాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. నాయకులు దొడ్ల వెంకట్రాంరెడ్డి, గంగుల గంగారాం, సంగ్రాంనా యక్, గోపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రావణి, దేవేందర్‌రెడ్డి, మన్నె సాయిలు, ప్రశాంత్ కుమార్, భూనేకర్ ప్రకాశ్, జెట్టి హన్మాండ్లు, కొండ శ్రీశైలం, జిన్న రఘు, మల్లారెడ్డి, కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు. నస్రు ల్లాబాద్‌లో నిర్వహించిన ప్రచారంలో బీఆర్ఎస్ నస్రుల్లాబాద్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు కంది మల్లేశ్, నాయకులు మైశాగౌడ్, నర్సింహులు గౌడ్, అజ్గర్ అలీ, మోసిన్, రాంబాబు, కలీల్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. కోటగిరి, పొతంగల్ మండలాల్లో ప్రచారం నిర్వహించారు. వర్ని మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పోచారానికి మద్దతుగా మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మోస్రా మండలంలో పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ వద్దకు ర్యాలీగా తరలివెళ్లారు. ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు రంజ్యానాయక్, కల్లాలి గిరి, రమేశ్ గౌడ్ పాల్గొన్నారు. మోస్రా మండలంలోని తిమ్మాపూర్, చింతకుంట, గోవూర్, దుబ్బా తండా, మోస్రా గ్రామాల్లో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ప్రచారం నిర్వహించారు.

### పోచారానికి కుల సంఘాల మద్దతు

కోటగిరి, నవంబర్ 21 : బాన్సువాడ నియోజకవర్గంలోని పొతం గల్ మండలం కొడిచెర్ల గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ, గంగ పుత్ర సంఘం సభ్యులు స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని మంగళ వారం కలిశారు. కారు గుర్తుకే ఓటు వేస్తామని, తమ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు. ఎస్సీ మాదిగ, గంగపుత్ర సంఘం సభ్యులు కలిసి తీర్మాన పత్రాన్ని పోచారానికి అందజే శారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తారని వారు తెలిపారు. కార్యక్రమంలో ముప్వ మున్నీ, మల్లేశ, కేశవ్ పాల్గొన్నారు.



నస్రుల్లాబాద్‌లో మ్యానిఫెస్టోను వివరిస్తున్న నాయకులు



స్పీకర్‌కు తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న కుల సంఘం సభ్యులు

# స్థానికేతర నాయకులు మనకొద్దు

- లక్ష మెజార్టీయే లక్ష్యంగా పని చేద్దాం..
- డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి

రుద్రూర్, నవంబర్ 21 : తిరుగులేని నాయకుడు పోచారం శ్రీనివాసరెడ్డికి లక్ష మెజార్టీ అందించడమే లక్ష్యంగా పని చేద్దా మని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి కార్యకర్తలతో అన్నారు. రుద్రూర్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బాన్సువాడ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. నియోజకవర్గంలో పోచారం శ్రీనివాసరెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ప్రచారం లేకుండా ఆద రించే అవకాశం ఉంది. కానీ కాంగ్రెస్ బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపో కుండా ప్రజలు జాగ్రత్త పడాలని సూచించారు. గతంలో ఏనుగు రవీందర్‌రెడ్డి పని చేసిన నియో జక వర్గంలో కొన్ని గ్రామాల గురించి పూర్తిగా తెలి యదని, అలాంటి నాయకుడు ఇక్కడ ఏం తెలి యని నియోజకవర్గంలో ఎలా పని చేస్తాడని ప్రశ్నించారు. నేడు రుద్రూర్ మండల కేంద్రంలో పోచారం శ్రీనివాసరెడ్డి 10 గంటలకు ఎన్నికల ప్రచారం చేపట్టనున్న సందర్భంగా భారీ సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జడ్పీటీసీ నారోజి గంగారాం, పార్టీ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, కార్యదర్శి బాలరాజు, వైస్ ఎంపీపీ సాయిలు, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, విండో చైర్మన్ సంజీవ్‌రెడ్డి, పార్టీ గ్రామాధ్యక్షుడు గంగారాం, సీని యర్ నాయకులు నాగేందర్, సయ్యద్ ముల్తాని, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ ఖాయం'



మాట్లాడుతున్న అట్లూరి రమాదేవి, పోచారం సురేందర్‌రెడ్డి

కోటగిరి నవంబర్ 21: ఎన్నికల సంద ర్భంగా బాన్సువాడ నియోజకవర్గానికి వచ్చిన కాంగ్రెస్, బీజేపీ పార్టీ అభ్యర్థులపై ప్రజల్లో నమ్మకం లేదని, వారు వారి నియోజకవర్గంలో ఒడిపోయారని మళ్లీ ఇక్కడ వచ్చి పోటీ చేస్తున్నారని, అక్కడ చెల్లని రూపాయి ఇక్కడ ఎలా చెల్లుతదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకురాలు అట్లూరి రమాదేవి అన్నారు. మంగళ వారం కోటగిరి బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ బాన్సువాడ నియోజకవర్గ ప్రజ లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటు తనవంతు సేవలు అందిస్తూ, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన పోచారం శ్రీనివాసరెడ్డికి మాత్రం ప్రజల్లో విశేష స్పందన లభి స్తుందని ఎక్కడికెళ్లినా పోచారం సారూ గెలుపు ఖాయమైందని మెజార్టీ కోసమే ప్రచారం చేస్తున్నామని జనాలు సంతోషంగా అంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు అట్లూరి రమాదేవి అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో నాటి పాలకులు తెలంగాణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని, సీఎం కేసీఆర్ తెలంగాణ సాధించిన 9 ఏండ్లలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. పోచారం శ్రీనివాసరెడ్డి కూడా 11 వేల డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేశారని తెలిపారు పోచారంతో పాటు ఇద్దరు కుమారులు పోచారం సురేందర్‌రెడ్డి, పోచారం భాస్కర్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబా టులో ఉంటూ సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. పోచారం శ్రీని వాసరెడ్డి లక్ష మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. సమావే శంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి,రాజేందర్‌రెడ్డి, బీర్కూర్ కమ్మ సత్యనారయణ, కిశోర్ బాబు, పత్తి లక్ష్మణ్, సిద్ధూ, బీర్కూర్ గంగాధర్,అనిల్, గంగా ప్రసాద్‌గౌడ్, జానీ, సీహెచ్ గురునాథ్, తదితరులు ఉన్నారు.